REGD. No. HNL 18 ESTD: 1930 23-3-1990 శుక్రవారం రు. 1.50 లు

# జమీన్ రైతు

మద్రాసులో ఫర్నిచర్ హైరర్స్
- నెల్లూరు వారిచే నడుపబడుచున్నది -
మద్రాసులో వివాహాది శుభకార్యములకు కావలసిన షామియానాలు, కుర్చీలు, స్టీలు టేబుల్స్, పాంప్రి సామాన్లు మొదలైనవి బాడుగకు ఇవ్వబడును
స్వామి సప్లయర్స్
నం. 8, కార్పొరేషన్ కాలనీ వీధి, పవర్ హౌస్ దగ్గర,
కోడంబాకం - మద్రాసు-24.

సంపుటి: 61 సంచిక: 13 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు * * మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

## సమస్యలు ప్రక్కకునెట్టి బుద్ధుడిపై ఆగం!

బుద్ధ విగ్రహం హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో పడిపోయింది. ఎన్. టి. రామారావు దీనిపై రభసచేశాడు. రాజారామమోహనరాయ్ 180 సంవత్సరాల క్రితం విగ్రహారాధన వద్దని మొత్తుకుంటే, మళ్ళీ పెద్ద విగ్రహాలు చేసి పూజిస్తున్నారు. హిందువులలో ధాందరులు బుద్ధవిగ్రహాన్ని వ్యతిరేకిస్తున్నారు. చెన్నారెడ్డి అనేక పర్యాయాలు దీని అయిష్టతనుచూపారు. విగ్రహం ఒడయా 9 గంటలకు దరలించ పంపిస్తుండగా, తెల్లవారుఝామున 5 గంటలకే ఎందుకు త్వరత్వరగా తరలించారో తెలియదు. ముంద్రా అనే ఎ.బి.సి. కంపెనీ వ్యక్తి చనిపోయాడో, పారిపోయాడో తెలియదు. లోగడ తెలుగుదేశానికి సలహాదారుగా వున్న పి. ఎ. చౌదరిని విచారణకై నియమించి చెన్నారెడ్డి తెలివిగా ప్రవర్తించారంటున్నారు. నివేదిక అనుకూలంగా వచ్చినా ప్రతికూలంగా వచ్చినా తగిన సంజాయిషీ చెప్పాల్సి. అసలు ప్రజా సమస్యలు వదిలేసి విగ్రహారాధనలో పడి ప్రజల దృష్టి తప్పిస్తున్నారు. ★

డా. డి. గురుదేవి - అడ్రసు మార్పు
మా క్లినిక్‌ను జూబిలీ హాస్పిటల్ క్వార్టర్సునుంచి సింధూర నర్సింగ్‌హోం ప్రక్కవీధి, కుడివేపువైపు మూడవబిల్డు —
డోర్ నంబర్ 24-843, శాంతినగర్ కు
మార్చబడినది. గమనించ ప్రార్థన.
డాక్టర్ డి. గురుదేవి యం. డి., డి. జి. ఓ.
సివిల్ సర్జన్ స్పెషలిస్టు
ఫోన్: 8404

మద్రాసు నుండి గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు రాక
డా॥ కె.వి.ఎస్. ప్రసాద్ M.D. (Gen), D M. (Gastro)
జీర్ణకోశము, ప్రేగులు, మరియు లివరు వ్యాధుల స్పెషలిస్టు
1.4.90 తేది ఆదివారం, ప్రతినెల మొదటి మరియు మూడవ ఆదివారములలో నెల్లూరు వచ్చెదరు. గ్యాస్ట్రోస్కోపి అనబడు పరీక్షచేసి కడుపులో పూత, పుండు, క్యాన్సరు, వంటి రోగముల నిర్ధారణ చేసెదరు. (ఈ పరీక్షకు ఖాళీ కడుపుతో రావలెను) సంప్రదించుటకు:
సింధూర నర్సింగ్ హోమ్
దర్గామిట్ట, నెల్లూరు. ఫోన్: 2045

కోళ్ళు చేపల పెంపకందార్లకు
ఇకనుండి మీకు కావలసిన DOB మరియు DOC ఇతర ప్రదేశాలనుండి దిగుమతి చేసుకోవాల్సిన అవసరంలేదు!
అతితక్కువ ధర అత్యధిక నాణ్యతగల ఎక్స్‌పెల్లర్ క్వాలిటీ
DOB నూనెతీసిన తవుడు
DOC నూనెతీసిన వేరుశెనగ చెక్క
మా ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేయబడి అందుబాటైన ధరలకు నేరుగా రైతులకు లభించును. ఇతర వివరాలకు సంప్రదించండి.
శ్రీ శక్తి అగ్రో ఆయిల్స్ ప్రై.లి.
పొట్టేపాళెం, నరసింహస్వామికొండ రోడ్
నెల్లూరు-4 ఫోన్: 7405, 6291, 2079
Our Bankers are State Bank of India

### రెంటికీ చెడిన రేవడి జనతా బాబుల్ రెడ్డి!

## ఇస్తానన్న పదవులొద్దన్నా కోరిన రాజ్యసభ రాలేదు!

అధికారపక్షంలోనే గాదు, ప్రతిపక్షాలలోనూ చాలా వింతలు, తమాషాలు జరుగుతుంటాయి. ఆంధ్రప్రదేశ్ జనతాదళ్ వారు ఇటీవల సమావేశమైనప్పుడు అనేక విడ్డూరాలు బయటపడ్డాయి. ఆ పార్టీ అధ్యక్షుడు బాబుల్‌రెడ్డికి కేంద్రంవారు చాలా పదవులు యిస్తామంటే వద్దన్నారట. అట్లా యివ్వజూపిన పదవులలో ఆదర్శకాలం రాయబారపదవులు, మోనోపలీ ట్రేడ్ కమిషన్ అధ్యక్షపదవి వున్నాయట. ఎందుకు కాదన్నారంటే, త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో జనతాదళ్ ప్రభుత్వం వస్తుందనీ, అప్పుడు ముఖ్యమంత్రి పదవి బాబుల్‌రెడ్డికి కాకుండాపోతుందనీ భావించి వద్దన్నారట. ఈలోగా బాబుల్‌రెడ్డి రాజ్యసభకు నిలవాలని తలపోస్తే, పెక్కు జనతా సభ్యులు వ్యతిరేకిస్తూ "ఎట్టిపరిస్థితిలోను రాదని స్థానాలకోసం పన్నాగులు కొట్లాడుకున్నట్లున్నద"న్నారట. బాబుల్‌రెడ్డిని అధ్యక్షస్థానం నుండి తొలగించాలని కేంద్రం భావిస్తున్నదట.

"మీ పాదం మా నియోజకవర్గంలో తొలిసారి పెట్టాలని" అర్థించిన జయపాల్‌రెడ్డి-ఓడిపోగానే ఎన్. టి. రామారావును అడ్డగోలుగా తిట్టేసి, ఢిల్లీ చేరుకున్నారు. రాజ్యసభసీటు అవసరమయ్యేసరికి మళ్ళీ రాయబారాలు చేయించి రామారావును ప్రతిమాలాడుకున్నాడు. బ్రహ్మానందరెడ్డి అనుచరుడుగా రాజకీయాల్లో ప్రవేశించిన జయపాల్‌రెడ్డి, మాటకారిగా పేరుతెచ్చుకున్నాడు. ★

Trade wings Couriers
Division of Trade-Wings Ltd.
HOTEL AJANTA-Trunk Road, Nellore-1
Tel: 8678 & 6350
ESSAR ADS

## రాజ్యసభ అభ్యర్థిత్వాల రాజకీయాలు!

రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థులు ఎంపికయ్యారుగదా. వీరిలో ఎం. ఎం. హాషింను అందరూ మరచిపోయారు. ఆయన కెనడాలోవుండగా పిలిపించి సీటు యిచ్చి, చెన్నారెడ్డి తన భట్రాజు మిత్రుడికి 10 సంవత్సరాలపాటు అవకాశం కల్పించారు. లోగడ బాబుల్‌రెడ్డి పోటీచేసి, హాషిం ఓడిపోటానికి కారణభూతులయ్యారని చెప్పుకున్నారు. హాషిం ఉర్దూలో చక్కని బూతులు మాట్లాడుతారని సన్నిహితులు అంటారు. లోగడ హోంమంత్రిగా వుండగా, ఒక కొండచిలువను తనబంగళా ఆవరణంలో పెట్టుకున్నాడు. ఒకరోజు అది కనిపించ పోయేసరికి వైర్‌లెస్ సందేశం యిచ్చి నగరమంతా వెతికించారట. తీరా అది ఆయన బంగళాలోనే వున్నదట. అట్లా అధికార దుర్వినియోగంచేసిన హాషిం మళ్ళీ రంగప్రవేశంచేశాడు—

ఆర్. కె. ధావన్ పాకిస్తానుమంచి శరణార్థిగావచ్చిన యశ్‌పాల్ కపూర్ బంధువు. ఇందిరాగాంధీవద్ద 1960 నుండి నమ్మినబంటుగా వున్నాడు. అత్యవసర పరిస్థితిలో, ఆ తరువాత సంజయ్‌గాంధీ అనుకూలుడు. రాజీవ్‌గాంధీ కొన్నిరోజులు దూరంపెట్టి మళ్ళీ తీసుకొచ్చారు. ప్రధాని నివాసంలో వుంటూ వ్యక్తుల జీవితాలను తెలుసుకున్నవాడు. ఆంధ్రప్రదేశ్

Phone: 417
Rao's Academics
Vengala Rao Nagar
KAVALI-524 202
EAMCET 1990 (SHORT TERM)
&
Polytechnic Entrance
ఏప్రెల్ 4 నుండి క్లాసులుప్రారంభం
( 989 EAMCET RESULT 58%
PERHAPS THE BEST)
Y. V. Chalapathi Rao
Principal (Rtd.)
DIRECTOR.

# పినాకిని తీరం

## నిజాన్ని నిర్భయంగా చెప్పేరు రాజశేఖరరెడ్డి!

శ్రీ ఎం. ఎం. హాషింసాహెబుకు రాజ్యసభ కాంగ్రెస్ టికెట్ ఇవ్వడంపై పార్లమెంటు సభ్యుడు డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాలు, చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్‌లో నేడు కాంగ్రెస్ సంస్థపట్ల … విశ్వాసంతో నిలచిన అసంఖ్యాకులైన కాంగ్రెస్‌వాదుల ఆవేదనకు ప్రతిబింబాలు; నిస్సహాయులైన కాంగ్రెస్ వాదులలో హృదయగతంగా వున్న ఆవేదన నిస్పృహ ఆయన నోటినుండి వెలువడిన అగ్నికణాలు; గుండెను చీల్చే కార్యకర్తల … వేదనను వెలువరించిన మాట లవి! ఢిల్లీలో రాజీవ్‌గాంధీ సమక్షంలో వుండి నిజాన్ని ఇంత నిర్భయంగా ప్రకటించగలిగిన రాజశేఖరరెడ్డిని ఎన్ని నోళ్లతో, ఎంతగా ప్రశంసించినా చాలదనిపిస్తుంది.

రాజశేఖరరెడ్డి గుండెగలిగిన రాయలసీమ రెడ్డి అని తెలుసు; దెబ్బకు దెబ్బ ప్రతీకారం ప్రతీకారం చేయగలిగిన … అని తెలుసు; స్నేహానికి ప్రాణమిచ్చే … మనిషి అని తెలుసు; మంచిగాని చెడుగాని మొండిగా అంతగా నిలబడగల … తెలుసు; తెలుగుదేశం … పీడలు … దర్శనం జేసినా, రాయలసీమ ఎన్నికలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయగలిగిన పట్టుదలగలిగిన మనిషి అని తెలుసు. కాని వైద్యశాస్త్ర పట్టభద్రుడైన … ఇంత … గీతా … గుండెలో … ఆత్మగౌరవం … ప్రేమను … వ్యక్తిత్వం కలిగిన సునిశిత మేధావి అని ఊహించలేదు. "… " — ఈ శ్లోకాన్ని … అన్నట్లు గీతాసారాన్ని … రాజ్యసభ అభ్యర్థి … ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల గొంతులో పోశారని డాక్టర్ రాజశేఖరరెడ్డి వ్యంగ్యోక్తులతో చెన్నారెడ్డి గారిని …, కడవరి కాలంలో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను విస్మరించి, అవమానించి అవకాశవాదులను అందలం ఎక్కిస్తున్న ప్రతి కాంగ్రెస్‌నాయకుడు సిగ్గుతో తలవంచుకునేటట్లు చేయగలిగారు. రాష్ట్రంలో ఎంత మంది నాయకులు ఇటువంటి అన్యాయాలను బహిరంగంగా ఎదుర్కొనగలిగి వున్నారు? పదవుల ఆశతో, అధికారపు దాస్యంతో బానిసలై నోరు మెదపలేకపోతున్న పెద్ద నాయకులు ఆడింది ఆట పాడింది పాట అయిపోతున్నది.

హాషింసాహెబుగారు 1978 చెన్నారెడ్డి మంత్రివర్గంలో హోంశాఖామాత్యులు; ఆ శాఖ పరువు ప్రతిష్ఠలను మంటకలిపిన పెద్ద మనిషి. మంత్రిత్వం పోయినతర్వాత, కాంగ్రెస్ అభ్యర్థిగా ఒకసారి రాజ్యసభకు పోటీచేసి, అందులో పరాజితులై, అరేబియా నుండి అమెరికాలో విశ్రాంతి తీసుకుంటుండిన 'కాంగ్రెస్‌యోధుడు'. చెన్నారెడ్డిగారు రాజ్యసభ అభ్యర్థిత్వంకోసం పిలిపించి … అమెరికా నుండి హైదరాబాదుకు విజయం చేసిన నాయకుడు! "…ఎన్. టి. ఆర్. … రంలోకి వచ్చినతర్వాత … ప్రతిపక్ష … పోరాటంలోనే … ఎదుర్కొన్నారు, శరీరంపై లాఠీల … జరుగుతున్నా వెన్నుచూపని కాంగ్రెస్ యోధులను … కాంగ్రెస్ … గత ప్రభుత్వ … ఎందరో త్యాగధనులు, గత ప్రభుత్వ అన్యాయపు కేసులతో, కోర్టుల్లో, జైళ్ళలో … తీవ్రవాదానికి గురైన వేలాదిమంది కాంగ్రెస్ సోదరులు… … కాంగ్రెస్ అవమానాలు జరిగిన, జరుగుతున్న, ఆ పగతో పార్టీకార్యక్రమాన్ని నిశితంగా పరిశీలిస్తున్నారని…" అంటూ కాంగ్రెస్‌ను అప్రతిష్ఠపాల్జేసే ఏ కార్యక్రమాన్ని, ఏ నాయకుడ్ని సహించరని డాక్టర్ రాజశేఖరరెడ్డి మెత్తగా, మృదువుగా కొరడాతో కొట్టినట్లు హెచ్చరిస్తున్నారు. ఎంత కడుపు మండనిదే, హృదయం ఎంతగా దహించుకొనిపోనిదే రాజశేఖరరెడ్డి ఇంత తీవ్రమైన పదజాలాన్ని ప్రయోగిస్తారు?

రాజశేఖరరెడ్డిగారు హాషింవంటి అభ్యర్థుల నిర్ణయంలో ఒక్క చెన్నారెడ్డిగారినే నిందిస్తున్నారు. కాని ఇటువంటి పాపాల్లో రాజీవ్‌గాంధీగారికికూడా భాగంలేదంటారా? ఇప్పుడు సరే చెన్నారెడ్డివంటి అధికారం వున్న నాయకుల మాటకు అడ్డం చెప్పలేని నిస్సహాయ స్థితిలో రాజీవ్‌గాంధీ వుండవచ్చు; కాని మొన్నటివరకు ఆయనసైతం పరీక్షా సమయంలో పార్టీని కనిపెట్టుకొని వుండిన కాంగ్రెస్‌కార్యకర్తలను నిర్లక్ష్యంగావించి, నేలపాలు చేయలేదా? 1984 ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు సమాధి కట్టలేదా? అవన్నీ చెప్పిపోవడంవల్ల సిన విషయం కాదది. … వైఖరిని … ఎవ్వరూ కాదనలేరు.

నిజాన్ని నిర్భయంగా ప్రకటించిన డాక్టర్ రాజశేఖరరెడ్డి వంటి నాయకుల నుండి కార్యకర్తలు స్ఫూర్తిపొందాలి. అన్యాయాన్ని నిర్మొగమాటంగా నిర్దాక్షిణ్యంగా అడ్డుకోగలిగితే కాంగ్రెస్ … నయమైపోతాయి; నాయకులనేవారి తిక్కలన్నీ కుదిరిపోతాయి!

అయ్యా రాజశేఖరరెడ్డి! మీ … మీ రక్తంవలె మా రక్తం వేడి … లేదు; మా రక్తం … చెందినట్లుంది. ఏ అపకారం జరిగినా, అన్యాయం జరిగినా, అవమానం జరిగినా సర్దుకుపోయే … స్వభావం తప్ప, పోరాడే … మాకు కలుగలేదు, అసలు మా శక్తిమీద మాకే నమ్మకం పోయింది. అందువల్లనే జంకుగొంకు లేకుండా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడగలిగిన మీకైనా జేజేలు చెప్పడం భావ్యమని తలుస్తున్నాను!

## ఈరోజుల్లో బయటకురాని రహస్యమేముంది బ్రదర్?

"9-8-90 తేదీ జమీన్ రైతులో ప్రచురింపబడిన— నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి ముఖ్యమంత్రి మందలింపు, చరిత్ర పునరావృతమవుతుందా?—అన్న విషయానికి ప్రత్యుత్తరం" అంటూ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడట డాక్టర్ ఎ. ఎ. కుమార్ రెడ్డి పెద్ద ప్రత్యుత్తరమే వ్రాశారు. అంతేకాదు— "నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారిపైన, ప్రసన్నకుమార్‌రెడ్డి పైన చేస్తోన్న ఈ నిరాధారమైన ఆరోపణలపై ఎటువంటి విచారణకైనా సిద్ధమే" అంటున్నారాయన.

జమీన్ రైతులో ఆధారం వచ్చిన వార్తాకథనం హైదరాబాదుది. వార్తలో వచ్చిన పేరు శ్రీనివాసులురెడ్డి ఒక్కరిది మాత్రమే; ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రస్తావన అందులో లేదు. హైదరాబాదులో శ్రీనివాసులురెడ్డిగారికి సంబంధించిన వార్తపై ప్రత్యుత్తరమివ్వడానికి నెల్లూరులోనో, నాయుడుపేటలోనో వున్న కుమారరెడ్డి గారెవరు? మంత్రిగారు … అటువంటి అధికార పత్రం ఏమైనా వ్రాసియిచ్చారా? శ్రీనివాసులురెడ్డిగారు తనమీద వచ్చే విమర్శలకు జవాబు చెప్పుకోలేని అసమర్థులేమీ కాదే! శ్రీనివాసులురెడ్డిగారి పేరు వచ్చినప్పుడంతా, వున్నా లేకున్నా ప్రసన్నకుమారరెడ్డి పేరు చేర్చుతుంటారెందుకని? అసలు శ్రీనివాసులురెడ్డిగారి పక్షాన శ్రీ … వివేకానందరెడ్డిగారికి ఇవ్వబడిన నోటీసులో కూడా వూహించుకొని ప్రసన్నకుమారరెడ్డి పేరుకూడా జతచేయబడింది. పాపం, తండ్రిచాటు బిడ్డ అయిన ప్రసన్నకుమారరెడ్డిని అనవసరంగా వారి అనుయాయులే రంగంలోకి లాగుతున్నారెందువల్ల? … ఆయన పేరు వుదహరించకపోతే హుందాగా వుండేదికాదా - భుజాలు తడుముకోవడమెందుకు?

మంత్రిమండలిలో ఏమి మాట్లాడారో బయటకు తెలిసేవీలులేదట—ఎవరైనా ఆ సమావేశంలో పాల్గొన్నవారు 'స్వార్థం'తో రాజ్యాంగవిరుద్ధంగా ఆ విషయాలు పత్రికలవారికి అందిస్తేనప్ప అంటున్నారు కుమారరెడ్డిగారు. మంత్రివర్గంలోనేకాదు, మంత్రుల మనసులోని విషయాలుకూడా పత్రికలలో ప్రముఖంగా ప్రకటితమవుతున్నాయి. దేవీలాల్ రాజీనామా వార్త ఎవరుచెప్తే ముందు బయటకు పొక్కింది? ఇటువంటివాటిని వెల్లడించేవారందరూ స్వార్థపరులేనా? నిత్యం ఎన్నో రహస్య వార్తలను పత్రికలలో చదివే విద్యార్థికు

—కొరవ 8వ పేజీలో



# కష్టాలేగాని, ప్రభుత్వంలో మార్పు వుండదు!

[illegible]

- పన్నాలు, పంటలు, ధాన్యం ధరలు తగ్గును-
- చక్కెర, నూనె, గుడ్డల ధరలు ఎక్కువ-
- నేరాలు రెట్టింపు-
- చోర, రోగ, క్షామ బాధలు అధికం-
- ఉత్తరదేశంలో ప్రకృతి విలయం-
- ప్రజానష్టం ఎక్కువ-
- ఎండలు తీవ్రం-

[illegible]

సంవత్సరాధిపతుల ఫలితాలు

[illegible]

వర్షలగ్న ఆగల్లగ్నములు

[illegible]

- మేనెలలో కర్తరి
- జూలై గురు మౌఢ్యమి-
- సెప్టెంబరు నుండి డిసెంబరు వరకు శుక్రమౌఢ్యమి,
- జూలైలో సూర్య, ఆగస్టు చంద్ర గ్రహణాలు
- 1991 జనవరి 15 తేది సంక్రాంతి
- యమునానది పుష్కరం

[illegible] సుగంధ ద్రవ్యములు, వస్త్రములు, బంగారు, వెండి లోహముల ధరలు పెరుగును. డిసెంబరు-మార్చినెలమధ్య మాంసాహారము, వాహనముల ధరలు పెరుగును. [illegible]

### ఆర్ద్రకార్తె

[illegible] నెల 22 తేది మధ్యాహ్నము ఆర్ద్రకార్తె ప్రవేశమగుటవలన ఉత్తర భారతదేశమున వర్షము, ధాన్య వస్త్రోత్పత్తి బాగుండును. దక్షిణభారతమున వర్షములు తక్కువ. మొత్తముమీద దేశమున ధాన్యోత్పత్తి బాగుండునని చెప్పవలెను.

### మౌఢ్యమి

జూలై 1 తేది నుండి 31 తేది వరకు గురుమౌఢ్యమి. సెప్టెంబరు 27 తేది నుండి డిసెంబరు 1 తేది వరకు శుక్రమౌఢ్యమి యుండును. ఈ సమయమున వివాహాది శుభకార్యములు చేయరాదు.

### కర్తరి

మేనెల 4 తేది నుండి 28 తేది వరకు కర్తరి యుండును. గృహ నిర్మాణాది పనులు చేయరాదు.

### గ్రహణము

22-7-1990 ఆదివారము సంపూర్ణ సూర్యగ్రహణము. మనదేశంలో [illegible]

- నాయకులమధ్యస్పర్థలు అరాచక పరిస్థితులు-
- ప్రభుత్వంలో మార్పు వుండదు-
- పంజాబ్, కాశ్మీర్‌లలో పరిస్థితి యధాతథం
- చైనాలో ప్రజా తిరుగుబాటు
- బెనజీర్, నజీబ్‌లకు పదచ్యుతి-
- శ్రీలంక అధిపతికి గండం?

నకు ఉత్తరభాగమున కనుపించును.

6-8-90 శ్రావణపూర్ణిమ సోమవారం రాత్రి 8-30 మొదలు 9-00 గంటలవరకు పాక్షిక చంద్రగ్రహణము.

—తరువాయి 11 వ పేజీలో

## 'ప్రమోద' ఫలితాలు : స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఏ.

[illegible]

రత్నములు, వస్త్రములు, ఆభరణముల ధరలు పెరుగును.

[illegible]

ధరలు


[illegible]


తుంగ, గరిక, దర్భ, రెల్లు లాంటి అతిక్లిష్టమైన కలుపు మొక్కలను వేళ్ళతో సహ నిర్మూలించుట సాధ్యమా?

ఇప్పుడు సాధ్యమే, ఎక్సెల్ వారి గ్లైసెల్‌తో.

గ్లైసెల్ - తుంగ, గరిక, దర్భ, రెల్లు, గుర్రపుడెక్క, తుటు, మొదలగు మొక్కలపై పిచికారి చేసిన అది మొక్కల వేళ్లవరకు వ్యాపించిపోయి సమూలంగా నిర్మూలిస్తుంది.





EXCEL

ఎక్సెల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
5-9-250-57/10 [illegible], 500 001.
ఫోన్ : 232618

అధీకృత డీలర్:
ఆర్.కె.ఎంటర్‌ప్రైజెస్, డోర్‌నెం. 17/125, [illegible] 4, [illegible], నెల్లూరు-524 001 ఫోన్ : 7520 [illegible]


## సణుగుడు

- ★ నిరుద్యోగులకు టోపీపెట్టే ముఠా నెల్లూరులో తిరుగుతున్నది: జాగ్రత్త!
- ★ మెక్లిన్స్ ఎన్నికల సంగతులు

[illegible]

—తరువాయి 8 వ పేజీలో

## ట్రాఫిక్ సమస్యలకు జెకె రెడ్డి సూచనలు- సమాంతర రోడ్లకు సన్నాహాలు చేయండి!

[illegible]

### సింహపురి

[illegible]

—తరువాయి 10వ పేజీలో

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## ప్లానింగ్ బోర్డుకు సుధాకరరావు

నెల్లూరు జిల్లా ప్లానింగ్ బోర్డు అధ్యక్షుడుగా రవాణామంత్రి శ్రీ జి. సుధాకరరావును నియమించారు. అర్థరు పదవి మధ్యలో నెరిగిపోతున్న నెల్లూరుజిల్లాలో వెలుగుతున్న రాగం నత్తా ఆయన దే వుందని అంటారేమో నెన్నారెడ్డి వయస్సుమీరిందనేకాని, సుధాకరరావుగారు ఆ 'ఇద్దర్నీ' సమ్మరాగం నడుస్తాడు. నిశ్శబ్దంగా మాట్లాడగం నేర్పరి ఆయన నైజం.

సుధాకరరావు గారు జనార్దనరెడ్డి కంటే శ్రీనివాసులురెడ్డికే ఎక్కువ సన్నిహితంగా వుంటుందేమో!

## జనార్దనరెడ్డి

వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 26 తేది నెల్లూరు పర్యటన; ఉదయం, దగదర్తి మండలం చెన్నూరులో రైతు సదస్సు; మధ్యాహ్నం ముత్తుకూరు మండలంలో కార్యక్రమాలు. 27తేది ఉదయం వేద పఠంలో పట్టాల పంపకం; దింతవరం కాలనీ ప్రారంభం; నెల్లూరు కాంగ్రెస్ భవనంలో ఉగాది పర్వది సేవనం; మధ్యాహ్నం పక్కిలి, వెంకటగిరి చూసుకొని రాత్రికి మద్రాసు వెళ్తారు.

## శ్రీనివాసులు రెడ్డి

రోడ్లమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 26 తేది నెల్లూరుపర్యటన. కావలి పి.జి. సెంటర్ కార్యక్రమంలో పాల్గొంటారు; 27 తేది వెంకటగిరి మండలంలో పర్యటన, సాయంత్రం హైదరాబాదుకు ప్రయాణం!

## బ్యాంకు ఎన్నిక — చెన్నారెడ్డి ఆశీస్సులు

నెల్లూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గం ఎన్నికలు ఏప్రిల్ 2 తేదీ జరుగుతాయి. 30 తేది నామినేషన్లు వేయాలి. ఈ ఎన్నికపట్ల జనార్దనరెడ్డి పట్టించుకోకపోవడంతో చంద్రమోహనరెడ్డికి చెన్నారెడ్డి ఆశీస్సులు లభించాయి. 19 తేది ఈ విషయమై ముఖ్యమంత్రి హైదరాబాదులో నెల్లూరు ఎమ్మెల్యేల సమావేశం జరిపారు. దానికి జనార్దనరెడ్డి హాజరుకాలేదు. తన అభ్యర్థిని ప్రతిపాదించలేదు. శ్రీనివాసులురెడ్డి మాత్రం చంద్రమోహనరెడ్డిని ఛైర్మన్‌ను చేయాలని పట్టుబట్టాడట. ఎమ్మెల్యేలనుంచి ఒకరిద్దరు మినహాయిస్తే పెద్ద వ్యతిరేకత ఎదురుకాలేదు. ఫలితంగా చెన్నారెడ్డి పెద్దమనిషి తరహాలో నిర్ణయం ప్రకటించేశాడట. ఆ 'తీర్పు' ప్రకారం, ఎమ్మెల్యేలు తలాఒక డైరెక్టరు పేరు చెప్పేటట్లు, ఛైర్మన్‌గా చంద్రమోహనరెడ్డి వుండేటట్లు నిర్ణయమైందట. దీనిపై జనార్దనరెడ్డి ప్రతిస్పందన ఏమిటో తెలియలేదు. ఆయన అభ్యంతరం పెట్టినంతే, చెన్నారెడ్డి జోక్యమే వుండేదికాదని ఎమ్మెల్యేలు నమ్ముతున్నారు.

ఆనం వివేకానందరెడ్డిమాత్రం ఇంకొకవైపు ఒంటరిగా ఎన్నికలకు సన్నాహాలు చేసుకుంటున్నారు. అప్పటివరకు అయన నది ఒంటరి పోరాటమే!

చివరకు చంద్రమోహనరెడ్డి ఏ పక్షం లేకుండా రాష్ట్రానికి జేస్తారేమో!

## కాంగ్రెస్ ఉగాది ఉత్సవం

గత సంవత్సరం వలెనే ఈ ఏడు మాదా నెల్లూరు ఇందిరా కాంగ్రెస్ భవనంలో 27 తేది ఉ. 10 గంటలకు ఉగాది వుత్సవం జరుగుతుంది. పంచాంగ శ్రవణం, కవితా గానం, సన్మానాలు వుంటాయి. వ్యవసాయ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి పాల్గొంటారు. అందరినీ ఆహ్వానిస్తున్నారు ఇందిరా భవన కమిటీ పక్షంగా శ్రీ పి. వి. రమణారెడ్డి.

## "నేను క్షమాపణ చెప్పే ప్రశ్నే లేదు"

రోడ్లు భవనాల శాఖామాత్యులు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు శ్రీ ప్రసన్నకుమారరెడ్డిగారల పక్షంగా 1 తేది ఇవ్వబడిన మాననష్టం నోటీసుకు శ్రీ ఆనం వివేకానందరెడ్డి 16 తేది జవాబిచ్చారు. వారు న్యాయవాదుల ద్వారా నోటీసు ఇప్పించగా, ఈయన తానే వాదివలెను ప్రత్యుత్తరం పంపారు.

మీ కక్షిదారులకు సంబంధించి నేను పత్రికలవారికి చెప్పినవన్నీ యథార్థాలే. ప్రజాసంక్షేమ లక్ష్యంతో అవినీతిని అరికట్టే వుద్దేశ్యంతో నేను అవిధంగాచెప్పాను. మీ కక్షిదారులనుగాని, మరెవరినిగాని అప్రతిష్టపాల్జేయడం నా వుద్దేశ్యంకాదు. నేను క్షమాపణ చెప్పటనే ప్రశ్నేలేదు. మీ క్లయింట్లు మీద్వారా నోటీసు ఇప్పించడంలోని వుద్దేశ్యం నన్ను బెదిరించడమే! మీకక్షిదారులు కోర్టులోవేసే దావాను ఎదుర్కొనడానికి నేను సిద్ధంగావున్నాను — అనేది శ్రీ వివేకానందరెడ్డి జవాబు సారాంశం.



16 తేది శిక్యవరపు రామరెడ్డిగారి జయంతిసభలో క్షేమేంద్రుని సాహిత్యంపై వుపన్యసించి,డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారినుండి సన్మానింపబడుతున్న నెల్లూరు సంస్కృత కళాశాల ఉపన్యాసకుడు డాక్టర్ ఉదాలి నరసింహశాస్త్రి.

తాను మునిసిపల్ ఛైర్మన్ అవినీతిని సహించలేక,తన వైస్‌ఛైర్మన్ పదవి పోతుందని తెలిసికూడా, కౌన్సిల్‌ను సూపర్‌సీడ్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరానని; కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి డైరెక్టరుగా వుండి, అప్పటి ఛైర్మన్ తనపదవిని తన స్వప్రయోజనాల కుపయోగించుకోవడం సహించలేక, డైరెక్టరుగా తనపదవిపోతుందని తెలిసికూడా బ్యాంకు డైరెక్టర్లబోర్డు రద్దుచేయవలసిందిగా కోరానని,తాను ప్రజా సంక్షేమదృష్టితోనే ఈ పనిచేశాననడానికి ఇవి నిదర్శనాలని శ్రీ వివేకానందరెడ్డి తన జవాబులో పేర్కొన్నారు మనుబోలు టోల్‌గేట్ టెండరును రద్దుచేయడంద్వారా ప్రభుత్వ ఖజానాకు కొన్ని లక్షల రూపాయల లాభం చేకూరుతుందని, తాను సకాలంలో జోక్యం కల్గించుకొని అధికారంలో వున్నవారి అవినీతి కార్యాలను బయటపెట్టబట్టే ఈలాభం చేకూరిందనే విషయాన్ని గమనించాలని శ్రీ వివేకానందరెడ్డి తన జవాబులో కోరారు.

పెద్దవారు మాననష్టందావాలతో కోర్టుకెక్కడం మూడికోసం పోతెకు పోయినట్లుగా వుంటుందని గతంలో ఎప్పుడో చెప్పుకున్నాము. రాజకీయవాదులు ఇటువంటి వాటిని పట్టించుకోకుండా ముందుకు సాగిపోవడం నిజ్జంగా వుంటుంది!

## బంగారు ధర తగ్గింది

కేంద్ర బడ్జెటులో బంగారు కంట్రోలు నిబంధనలను రద్దుజేసిన కారణంగా

—కారవ 7వ పేజీలో




జననం 29-6-1922 మరణం 17-3-1990

# ... శ్రద్ధాంజలి

మా అభివృద్ధికి అహర్నిశం కృషిచేసి మమ్ము తీర్చిదిద్ది మాకు సంఘంలో గుర్తింపుకు కారకులైన మహామనీషి, కార్యదక్షుడు అయిన

## యం. ఆదినారాయణరెడ్డిగారు

(మాజీ ఎం. ఎల్. ఏ - రాపూరు)
గుండవోలు - రాపూరు మండలం.

17-3-90 తేది శనివారం స్వర్గస్థులైనారు. వారికి శ్రద్ధాంజలిఘటిస్తూ, వారి

## ఉత్తరక్రియలు

28-3-90 తేది బుధవారం శిలాప్రతిష్ఠ

29-3-90 తేది గురువారం శిలోద్వాసన

గుండవోలు గ్రామములోని మా స్వగృహమున జరుగును.
కావున బంధుమిత్రులు తెలియగోరుతాము.

భార్య: రమణమ్మ, కుమారుడు - కోడలు: రాజేంద్రప్రసాద్‌రెడ్డి (సర్పంచ్, గుండవోలు), - అనిత
కుమార్తెలు - అల్లుళ్ళు: డి. ప్రభావతి-రామకృష్ణారెడ్డి,
సి. విద్యావతి-కృష్ణారెడ్డి (అడ్వకేటు-నోటరి), ఓ. హైమావతి - రామిరెడ్డి.
తమ్ముడు-మరదలు: యం. వెంకటరమణారెడ్డి-మంగమ్మ.
తమ్ముని కుమారుడు: యం. కుమారవెంకటేశ్వరరెడ్డి.
మేనల్లుడు: పెంగాటి మల్లారెడ్డి (మాజీసర్పంచ్-గుండవోలు)
మనుమడు-మనుమరాళ్ళు: పళనీ-బిందు, కావ్య, దివ్య, మానస, హర్షిత.

